# తథాగతా ప్రజా హితా

## శ్రీమతి సరస్వతి భట్టార్ గారి సౌజన్యంతో

**రచన : దాశరథి,**

**పాట : శ్రీమతి శాంతాచారి**

*తథాగతా ప్రజా హితా*

*సుధా పధాలపై సదా ప్రయాణమై*

*ప్రజాళి సాగెరా నివాళి పట్టెరా*

*తథాగతా ప్రజాహితా*

*తరతరముల బరువులెల్ల విడచీ*

*యుగ యుగముల వెతలల నెల్ల కడచీ(2)*

*పరహింసల నరహింసల వదిలియూ*

*ఘోరాలను క్రూరాలను మరచిపోయి తరలీ*

*సుధా పదాల పై సదా ప్రయాణమై*

*ప్రజాళి సాగెరా నివాళి పట్టెరా (తథాగతా)*

నరులేమీ సురలేమీ గురువులేమీ కరులేమీ

ప్రతి ప్రాణిని కరుణించి దయామృతము కురిపించి (2)

శాంతి శాంతి శాంతి కాంతి కాంతి కాంతి

జగతిని విహరించి సుఖములు కరిగించీ (2)

సుధా పదాలపై సదాప్రయాణమై

ప్రజాళి సాగెరా నివాళి పట్టెరా (తథాగతా)

దురాశలను నిరాశలను మానీ

అహింసనే పతాకగా పూనీ (2)

కులమతముల విభేదాలు, కలుష జనిత విహారాలూ

భేదాలూ వాదాలూ అన్నీ మానీ పోయీ(2)

సుధా పదాలపై సదా ప్రయాణమై

ప్రజాళి సాగెరా నివాళి పట్టెరా

తథాగతా ప్రజా హితా

తథాగతా ప్రజా హితా

*Keywords: tathAgatA, prajAhita, nivALi, ahimsa patAka, kulamatAlu, bhEdAlu vAdAlu, narulu, suralu, ghOrAlu, krUrulu*